# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

**పత్రికా ప్రకటన.** **తేదీ.14.12.2025.**

**సాంకేతికతనే ఆయుధంగా చేసుకుని పర్యవేక్షిస్తున్న నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు.**

- **ఏ.ఐ.డ్రోన్ మరియు సి.సి.కెమెరాల ద్వారా భవానిల రద్దీ పరిశీలన**
- **అమ్మవారిని దర్శనం చేసుకున్న పోలీస్ కమీషనర్ దంపతులు**

భవాని దీక్షల విరమణ కార్యక్రమ నేపథ్యంలో పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారి ఆధ్వర్యంలో ఆధునిక సాంకేతికతను ఆయుధంగా చేసుకుని పటిష్ఠమైన బందోబస్తే ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ఈ రోజు నగర పోలీస్ కమీషనర్ గారు సతీ సమేతంగా శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శనం చేసుకున్నారు. అనంతరం కమిషనర్ దంపతులకు టెంపుల్ ఈ.ఓ. మరియు చైర్మెన్ గార్లు వేద ఆశీర్వాదం అనంతరం అమ్మవారి ఫోటో అందజేశారు.

అనంతరం పోలీస్ కమీషనర్ గారు టెంపుల్ ఈ.ఓ. మరియు చైర్మెన్ గార్లతో భవానీ దీక్షా విరమణ కార్యక్రమ బందోబస్తే ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.

అనంతరం ఇతర పోలీస్ అధికారులతో కలిసి మెట్ల మార్గం, విరుముడి స్టాండ్ల ఏరియాను, హోమగుండాలు, ప్రసాదం కౌంటర్లను పరిశీలించి బందోబస్తే సిబ్బందికి పలు సూచనలు చేశారు.

మోడల్ గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం నుండి సి.సి.కెమెరాల ద్వారా స్నాన ఘాట్ లను, క్యూలైన్స్, పార్కింగ్ ప్రదేశాలను, కేశఖండన శాల, హోల్డింగ్ ఏరియాలను పరిశీలించి బందోబస్తే సిబ్బందికి తగు సూచనలు చేశారు.

అదేవిధంగా ఏ.ఐ. డ్రో న్ కెమెరాల ద్వారా గిరిప్రదక్షణ ఏరియాలలోని రద్దీని పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఐ.పి.ఎస్.,గారు, డి.సి.పి.లు శ్రీ లక్ష్మి నారాయణ ఐ. పి. ఎస్. గారు, ఇతర అధికారులు, ఇన్స్పెక్టర్లు, ఎస్. ఐ.లు, సిబ్బంది పాల్గొన్నారు.

* * *